కులాంతర వివాహానికి రూ.10 లక్షలు ఇవ్వాలి

మియాపూర్, సెప్టెంబర్ 23 : కులాంతర వివాహం చేసుకున్న వారందరికీ రూ.10లక్షలు ప్రభుత్వం ఆర్థిక సాయంగా అందించాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాశ్‌కారత్ కోరారు. కేవీపీఎస్ పోరాట ఫలితంగానే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం, శ్మశాన వాటిక జీవో వచ్చిందన్నారు. కేవీపీఎస్ రంగారెడ్డి జిల్లా విస్తృత సమావేశం సోమవారం మియాపూర్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులాంతర వివాహ చట్టం తీసుకురావాలని, కుల దురహంకార దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వివాహం చేసుకున్న వారికి ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా సత్యం, అధ్యక్షులుగా సత్యం, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా డాక్టర్ రాజు, సహాయ కార్యదర్శిగా శ్రీనివాస్, నరేశ్, సభ్యులుగా శాంతయ్య, సునీత, నర్సింహ, నరేశ్, వెంకటేశ్ సహా మరో 14 మందితో కమిటీని నియమించారు. ఈ కార్యక్రమంలో కొంగరి కృష్ణ, సునీత, శాంతయ్య పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ సమావేశం

మియాపూర్, సెప్టెంబర్ 23: శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం మంగళవారం ఉదయం 10.30 గంటలకు బీఆర్ఎస్ భవన్‌లో నిర్వహిస్తున్నట్లు వివేకానందనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు సోమవారం తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరగనున్నందున నియోజకవర్గంలోని ముఖ్య నాయకులంతా సకాలంలో హాజరు కావాలని రంగారావు కోరారు.

గంజాయి చాక్లెట్ల పట్టివేత..
నిందితుడు రిమాండ్

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 23: గుట్టుచప్పుడు కాకుండా గంజాయి చాక్లెట్లను విక్రయిస్తున్న ఓ నిందితుడిని పట్టుకొని రిమాండ్‌కు తరలించిన ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకున్నది. సీఐ విజయవర్ధన్ తెలిపిన ప్రకారం.. గాజులరామారం ప్రాంతానికి చెందిన ఇస్సార్ సింగ్(55) గత కొన్నేండ్ల నుంచి చెడు అలవాట్లకు బానిసై తక్కువ సమయంలో ఖర్చుల కోసం డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో పంజాబ్ రాష్ట్రం రాణిపూర్ జిల్లా ఆనంద్‌పూర్ ప్రాంతానికి చెందిన సాహిల్ నుంచి గంజాయి చాక్లెట్లను సేకరించి, ఒక్కో చాక్లెట్‌ను రూ.40లకు స్థానికంగా ఉన్న కార్మికులకు విక్రయిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు మాదాపూర్ ఎస్ఓటీ టీం, పేట్‌బషీరాబాద్ పోలీసుల బృందంతో సుచిత్రలోని ఆటోస్టాండ్ వద్ద పట్టుకొని విచారించగా అతడి వద్ద రూ.1లక్షా 5,900 విలువ చేసే 80గ్రాముల పొడి గంజాయి చాక్లెట్లు లభించడంతో నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

గంజాయి పట్టివేత.. 8 మంది అరెస్టు

గంజాయిని విక్రయిస్తున్న వ్యక్తితో పాటు గంజాయి సేవిస్తున్న మరో ఏడుగురిని జీడిమెట్ల పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. జీడిమెట్ల ఎస్ఐ హరీశ్ తెలిపిన ప్రకారం... రాంరెడ్డినగర్‌లో గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారంతో బాలానగర్ ఎస్ఓటీ పోలీసులు గంజాయి అమ్ముతున్న మహ్మద్ సైఫ్‌అలీతోపాటు గంజాయి సేవిస్తున్న షేక్ హిదాయిత్, షేక్ ఇమ్రాన్, మహ్మద్ అజాం, ఎ.దీనేశ్‌రెడ్డి, రాహుల్ సింగ్, మహ్మద్ మజీద్, మహ్మద్ ఫేరోజ్‌లను అరెస్టు చేసి జీడిమెట్ల పోలీసులకు అప్పగించారు. వీరి నుంచి 850 గ్రాముల గంజాయిని, 8 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఖాజగూడలో కొండకల్ వర్ధంతి

తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమకారుడు, శేరిలింగంపల్లి బీఆర్ఎస్ మాజీ ఇన్‌చార్జి దివంగత నేత కొండకల్ శంకర్ గౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం ఖాజగూడ పార్టీ కార్యాలయంలో నివాళులర్పించారు. బీఆర్ఎస్ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ముఖ్యఅతిథిగా పాల్గొని కొండకల్ శంకర్‌గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి పటిష్టమైన పునాదులు వేశారని ఆయన సేవలను కొనియాడారు. బీఆర్ఎస్ సీనియర్ మహిళా నాయకురాలు అంజమ్మ, నాయకులు దారుగ్‌పల్లి నరేశ్, రమేశ్ గౌడ్, అనిల్‌సింగ్, తిరుమల్లేశ్, మహిళా నాయకురాలు మాధవి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

– శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 23

ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతాం

■ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



కుత్బుల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

దుండిగల్, సెప్టెంబర్ 23:ప్రణాళికబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పేర్కొన్నారు. సోమవారం 125 గాజులరామారం డివిజన్ షిరిడి హిల్స్‌లో రూ.49.50 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలో ప్రణాళికాబద్ధంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ రూపాదేవి, ఏఈ కళ్యాణ్, డీజీఎం రవి, జలమండలి మేనేజర్ రోహిణి, కళ్యాణ్, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కుల అందజేత...

కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నియోజకవర్గానికి చెందిన 372 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్‌ఖాన్, ఆర్ఐ విజయ్, ఖలీం తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తి పనులను పూర్తి చేయిస్తా..

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మియాపూర్, సెప్టెంబర్ 23: కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసమే ప్రజలతో కలిసి పర్యటనలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. అసంపూర్తిగా మిగిలిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మాధవీనగర్‌లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై కాలనీవాసులు అధికారులతో కలిసి ఎమ్మెల్యే సోమవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో రహదారులు, డ్రైనేజీ,తాగునీటి సమస్యలను కాలనీ వాసులు ఎమ్మెల్యేకు విన్నవించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ...త్వరలోనే కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను పూర్తి చేయిస్తామన్నారు. డ్రైనేజీ మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఈఈ గోవర్ధన్, డీఈ రమేశ్, ఏఈ శ్రావణి, మహదేవ్, రవి, శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్, జిల్లా గణేశ్, కాశీనాథ్‌యాదవ్, మాధవీనగర్, మధుసూదన్‌రెడ్డి, రఘుకుమార్, చిన్నరెడ్డి, కార్తిక్, అనీల్, రామ్మోహన్‌రావు, మురళీ, ఆంజనేయులు పాల్గొన్నారు.

– వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వివేకానందనగర్‌కాలనీ కమాన్ నుంచి రూ. కోటితో నిర్మించనున్న డివైడర్ పనులను ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ సోమవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. డివైడర్ నిర్మాణంతో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభించడంతోపాటు పచ్చదనాన్ని పెంపొందించవచ్చునన్నారు. పనులను త్వరగా ప్రారంభించి నాణ్యతతో పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని, ప్రధాన రహదారి అయినందున ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



మాధవీనగర్‌లో కాలనీవాసులతో కలిసి పర్యటిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలి

అవంతినగర్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

అల్లాపూర్, సెప్టెంబర్ 23: ప్రజా సమస్యలు పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు దృష్టిసారించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను ఆదేశించారు. సోమవారం మూసాపేట డివిజన్ అవంతినగర్‌ఈస్ట్‌లో వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే స్థానిక సమస్యలను తెలుసుకునేందుకు పాదయాత్ర నిర్వహించారు. అవంతినగర్‌లో రోడ్ల, డ్రైనేజీ, తాగునీటి వంటి సమస్యలను పరిష్కరించాలని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పాత అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్ స్థానంలో కొత్త పైపులైన్ వేయాలని, అదే విధంగా కాలనీవాసులకు సరిపడా తాగునీరు సరఫరా చేయాలని ఆధికారులకు సూచించారు. అలాగే తాగునీటి పైపులైన్ కోసం తవ్విన రోడక్లు ప్యాచ్ వర్కులు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సీహెచ్.సత్యనారాయణ, నాగుల సత్యం, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తిరుపతి, అవంతినగర్ ఈస్ట్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరసింహారెడ్డి, ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

చెత్త, వ్యర్థాలను స్వచ్ఛ ఆటోలోనే వేయాలి

కూకట్‌పల్లి సర్కిల్ దిన్‌దయాల్‌కాలనీలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో డీసీ కృష్ణయ్య

కేపీహెచ్‌బీ కాలనీ, సెప్టెంబర్ 23: ఇంట్లో వెలువడే చెత్త, వ్యర్థాలను స్వచ్ఛ ఆటోలోనే వేయాలని, బహిరంగ ప్రదేశాల్లో వేయవద్దని కూకట్‌పల్లి సర్కిల్ ఉప కమిషనర్ కృష్ణయ్య అన్నారు. సోమవారం సర్కిల్ పరిధిలోని దీన్‌దయాల్‌కాలనీలో నిర్వహించిన స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని డీసీ కృష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వందశాతం స్వచ్ఛతను సాధించడమే లక్ష్యంగా ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇంట్లో వెలువడే తడిపొడి చెత్తను వేర్వేరుగా స్వచ్ఛ ఆటోలో వేయాలని ప్రజలను కోరారు. చెత్తను వ్యర్థాలను రోడ్డు పక్కన, ఖాళీ ప్రదేశాల్లో వేయడం సరికాదని, దీని వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారి దోమలు, ఈగలు వృద్ధి చెందుతాయన్నారు. అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞను చేయించారు. అక్టోబర్ 2న స్వచ్ఛా దివస్‌ను పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎం డీఈ శ్రీనివాస్ రావు, ఎస్ఎస్ మనోహర్‌రెడ్డి, ఎస్ఆర్‌పీ వినయ్‌కాంత్‌రెడ్డి, ఎస్ఎఫ్ఏలు రవీందర్ నాయక్, రాములు, సత్తయ్య, ఆర్‌పీలు, కాలనీలు వాసులు ఉన్నారు.

పార్క్‌లో అక్రమంగా వెలిసిన టెన్నిస్ కోర్టు కూల్చివేత

పార్క్‌లో అక్రమంగా వెలిసిన టెన్నిస్ కోర్టును కూల్చివేసిన హైడ్రా అధికారులు

మాదాపూర్, సెప్టెంబర్ 23: పార్క్‌లో అక్రమంగా వెలిసిన టెన్నిస్ కోర్టును సోమవారం హైడ్రా అధికారులు కూల్చివేశారు. మాదాపూర్ కావూరిహిల్స్ కాలనీకి చెందిన పార్క్‌లో ఓ మహిళ సూర్య టెన్నిస్ కోర్టును అక్రమంగా నడిపిస్తుంది. జీహెచ్ఎంసీ అధికారులు, సొసైటీ ప్రతినిధులు తెలిపిన ప్రకారం.. కృష్ణవేణి అనే మహిళ గత 10 ఏండ్లుగా పార్క్‌లో అక్రమంగా టెన్నిస్ కోర్టును నిర్వహిస్తున్నది. మొదటి ఏడాది సొసైటీ వారి వద్ద ఆ స్థలాన్ని లీజుకు తీసుకున్నది.తరువాత రెండు, మూడు సంవత్సరాలు జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ ఎస్టేట్‌కు ఫీజును కట్టి రెన్యువల్ చేసుకున్నది. నాల్గవ ఏడాది నుంచి అటు సొసైటీకి గాని, ఇటు జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ ఎస్టేట్‌కు గాని ఎటువంటి ఫీజు చెల్లించకుండా యథావిధిగా నడిపిస్తున్నది. దీంతో స్పోర్ట్స్ ఎస్టేట్‌కు ఎటువంటి ఫీజు చెల్లించడంలేదని తెలుసుకున్న సొసైటీ ప్రతినిధులు చందానగర్ జీహెచ్ఎంసీ సర్కిల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీతో టెన్నిస్ కోర్టు నిర్వాహకురాలు కృష్ణవేణి కోర్టు ఆర్డర్ తెచ్చుకొని యథావిధిగా నడిపించింది. దీంతో జీహెచ్ఎంసీ అధికారులు హైడ్రా అధికారులకు లెటర్ రాయగా.. హైడ్రా అధికారులు కోర్టు ఆర్డర్‌ను పట్టించుకోకుండా, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఈనెల 23న ఉదయం 6 గంటలకు పార్క్‌లో అక్రమంగా వెలిసిన టెన్నిస్ కోర్టు, జిమ్, వాలీబాల్ కోర్టులను కూల్చివేశారు. అనుమతులు లేనిదే ఎటువంటి కార్యకలాపాలు పార్క్‌లో నిర్వహించరాదని నిర్వాహకులను హెచ్చరించిన అనంతరం కావూరి హిల్స్ అని బోర్డును ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా స్పోర్ట్స్ అకాడమీ నిర్వాహకురాలు కృష్ణవేణి కావూరి హిల్స్ అసోసియేషన్ నుంచి 25 ఏండ్ల వరకు తమకు లీజుకు ఇచ్చారని గడువు ముగియకముందే అన్యాయంగా నిర్మాణాలను తొలగిస్తున్నారని ఆమె ఆరోపించింది.

నష్టపరిహారం అందించాలి

ఎంపీ ఈటల రాజేందర్

కేపీహెచ్‌బీ కాలనీ, సెప్టెంబర్ 23: కూకట్‌పల్లి నల్లచెరువు కూల్చివేత ఘటనలో బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం సాయంత్రం నల్లచెరువులో కూల్చివేతలను పరిశీలించి.. బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదల బతుకుల పట్ల హీనంగా వ్యవహరిస్తుందని, సొంత కాళ్లపై నిలబడి పనులు చేసుకుంటున్న పేదలను ఇబ్బంది పెట్టోద్దన్నారు. బాధితులను నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు, సూర్యారావు, స్థానిక నేతలు ఉన్నారు.

కూకట్‌పల్లి నల్లచెరువు కూల్చివేత ఘటనలో బాధితులను పరామర్శిస్తున్న ఎంపీ ఈటల

క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో
130 మందికి ఉద్యోగాలు

24లక్షల ప్యాకేజీకి ఎంపికైన చల్లా సాయిమహితరెడ్డి

24లక్షల ప్యాకేజీకి ఎంపికైన మోతూరి అమూల్య

కేపీహెచ్‌బీ కాలనీ, సెప్టెంబర్ 23:జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ యూనివర్సిటీ కళాశాల క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో 130 మంది విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చినట్లు వర్సిటీ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ విష్ణువర్ధన్ తెలిపారు. వర్సిటీ క్యాంపస్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులలో గోల్డ్‌మన్ సాక్స్ కంపెనీలో రూ.24లక్షల వార్షిక ప్యాకేజీతో ఇద్దరికి, జేపీ మోర్గాన్ కంపెనీలో రూ.19.75 లక్షల ప్యాకేజీతో ఒకరికి, ఒవరాకిల్ కంపెనీలో రూ.19 లక్షలతో 9 మందికి, వెల్స్‌ఫార్గో కంపెనీలో రూ.16లక్షలతో 15 మందికి, వెరిస్క్ కంపెనీలో రూ.17లక్షలతో ఇద్దరికి, హనివెల్ కంపెనీలో రూ.9లక్షలతో 15 మందికి, ఆల్‌స్టమ్ ఫ్రెంచ్ కంపెనీలో రూ.8.5లక్షల ప్యాకేజీలతో 33 మంది పీజీ విద్యార్థులతో పాటు మరో 53 మంది విద్యార్థులు పలు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కాగా, భారీ సంఖ్యలో విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో ఉద్యోగాలు లభించడంతో విద్యార్థులు సంబురాలు చేసుకున్నారు. కాగా..ఉద్యోగాలు పొందిన విద్యార్థులను రెక్టార్ విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరావు, కళాశాల ప్రిన్సిపాల్ జీవీ.నర్సింహారెడి అభినందనలు తెలిపారు. క్యాంపస్ కళాశాలలో చదివిన విద్యార్థులకు మంచి ఉద్యోగాలు లభించడం సంతోషకరమన్నారు.

ప్లేస్‌మెంట్‌లో ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి

ప్రజావాణి ఫిర్యాదులు వెంటనే పరిష్కరించేలా చర్యలు

కూకట్‌పల్లి జోన్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న జడ్సీ అపూర్వ్ చౌహాన్

కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న డీసీ నర్సింహ

కూకట్‌పల్లి జోన్ ఆఫీస్‌లో 26 ఫిర్యాదులు

కేపీహెచ్‌బీకాలనీ/కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 23 : ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని జడ్సీ అపూర్వ్ చౌహాన్ తెలిపారు. సోమవారం కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 26 ఫిర్యాదులు వచ్చాయి. టౌన్‌ప్లానింగ్ విభాగానికి 20, ఇంజినీరింగ్ 2, శానిటేషన్ 1, ఎలక్ట్రికల్ 1, ఎంటమాలాజీ 1, ఇతర విభాగానికి 1 ఫిర్యాదులు వచ్చాయి. ఈ ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆయా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జోనల్ ఏసీపీ గణపతి, యూబీడీ డిప్యూటీ డైరెక్టర్ పద్మనాభం, ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి, ఆయా విభాగాల అధికారులు ఉన్నారు.

–జంట సర్కిళ్ల కార్యాలయంలో... కూకట్‌పల్లి, మూసాపేట సర్కిళ్ల కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 11 ఫిర్యాదులు వచ్చినట్లు డీసీలు కృష్ణయ్య, రమేశ్ తెలిపారు. కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో 8 ఫిర్యాదులు టౌన్‌ప్లానింగ్ విభాగం.. మూసాపేట సర్కిల్ పరిధిలలో 3 ఫిర్యాదులకు గాను... టౌన్‌ప్లానింగ్ 1, ఇంజినీరింగ్ 2 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు.

బేబీ ఫీడింగ్‌ను ప్రారంభించిన జడ్సీ

కూకట్‌పల్లి జోన్ ఆఫీస్‌లో నూనతంగా ఏర్పాటు చేసిన బేబీ ఫీడింగ్ సెంటర్‌ను కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్సీ మాట్లాడుతూ... మాతశిశు సంక్షేమంలో భాగంగా కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో బేబీ ఫీడింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సెంటర్‌లో తల్లులు తమ పిల్లలకు పాలు ఇవ్వడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ సెంటర్‌లో తల్లిబిడ్డలకు సౌకర్యవంతమైన సీటింగ్, ఇతర సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఈ సెంటర్‌ను ఉపయోగించిన తల్లులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. బిడ్డలను పాలించే తల్లులు ఈ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీఈ శ్రీదేవి, ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి, ఏఈ రంజిత్, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

– కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్–గాజులరామారం జంట సర్కిళ్ల కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలపై ఫిర్యాదులు చేశారు. జంట సర్కిళ్ల ఉప కమిషనర్లు నర్సింహా, మల్లారెడ్డిల నేతృత్వంలో 17 సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం, అభివృద్ధికి కృషి

ప్రజల సంక్షేమం, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, సంఘ సభ్యులు ఆయన కార్యాలయంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సానుకూలంగా స్పందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు ప్రజా అవసరాలకు అనుగుణంగా మరిన్ని మౌలిక సదుపాయల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. *– దుండిగల్, సెప్టెంబర్ 23*

సూరారం నార్త్‌జోన్ స్కూల్ నూతన కిడ్స్‌జోన్ భవనాన్ని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ సోమవారం పాఠశాల యాజమాన్యంతో కలిసి ప్రారంభించారు. పాఠశాల ఫౌండర్ రవీందర్, రిటైర్డు హెడ్‌మాస్టర్ ఈశ్వరయ్య, ప్రిన్సిపాల్ వెంకటేశ్, జిల్లా మాజీ వైస్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, దివాకర్, గిరివర్ధన్‌రెడ్డి, వాసు, మహేశ్, చంది శ్రీను, కంది శ్రీరాములు, దుర్యోదన్, ఇంద్రసేనగుప్త, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. *– దుండిగల్, సెప్టెంబర్ 23*

ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన

కొంపల్లి సెయింట్ ఆంథోని ఎడ్యుకేషన్ సంస్థలో సోమవారం అల్వాల్ ట్రాఫిక్ సీఐ ఎ.నాగరాజు నేతృత్వంలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడిపి ఇతరుల ప్రాణాలతో చెలగాటం ఆడరాదని, ట్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్‌లు చేస్తే కొత్త చట్టాల మేరకు క్రిమినల్ కేసులు నమోదవుతాయని సూచించారు. ప్రతిఒక్కరూ అర్హత కలిగి ఉండి డ్రైవింగ్ లైసెన్స్‌లను తీసుకొని, ట్రాఫిక్ రూల్స్ పాటించి వాహనాలను నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆంథోనీ విద్యా సంస్థల నిర్వాహకులు సుందర్‌రాజు, ట్రాఫిక్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. *– కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 23*

కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను కేంద్రం రద్దు చేయాలి

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలుపుతున్న సీఐటీయూ నేతలు, కార్మికులు

బాలానగర్, సెప్టెంబర్ 23 : కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. సోమవారం బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలో కార్మికులు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన బ్లాక్ డే సందర్భంగా ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ సీనియర్ నాయకుడు బీఎస్ సుధర్శన్, జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులను తుంగలో తొక్కి యాజమాన్యాలు, దోచుకునే విధంగా చట్టాలను చేస్తూ నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనాలు రూ.26వేలు ఇవ్వాలని ఎన్నో ఏండ్లుగా పోరాటాలు చేస్తున్నా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మ